నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

17వ వసంతంలోకి

బుధవారం 15 మే 2024 పేజీలు 8

**హిం**దుత్వం, మోదిచరిష్మా, దేశరక్షణ, హిందువుల మనోభావాలు, రాష్ట్రంలో మనుగడకోల్పోతున్న బిఆర్ఎస్ కేంద్రంలో చేసేందేంటన్న భావన, అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు వేసిన ఓటుబ్యాంకు కొంతమేర తారుమారు, రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో జాప్యం, ప్రధానంగా వృద్దులు, మహిళలకు పించన్ల పెంపులో కనిపించని పురోగతి, బిఆర్ఎస్‌పైన క్రిందిస్థాయి ప్రజల్లో ఉన్న అభిమానం ఈ పార్లమెంటు ఎన్నికల ఓటింగ్‌లో ప్రభావంచూపినట్లు రాజకీయ విష్లేషకులు భావిస్తున్నారు. ఐతే బిజెపికి అనూహ్యంగా ఓటుబ్యాంకు పెరిందన్న విషయంలో ఎలాంటి అనుమానాలు లేవు. ఒకదశలో కాంగ్రెస్‌పార్టీ వర్గాలు సైతం ఈ విషయంలో లోలోపల గుబులు పడుతున్నారు. ఐతే ప్రభావితాంశాలు ఏవైనా ఎన్ని ఉన్నా నియోజకవర్గంలో అట్టడుగు ఓట్లతో ఉన్న బిజెపి అగ్రస్థానంలోఉన్న కాంగ్రెస్ బిఆర్ఎస్‌లను ఏమేరకు ఢీకొట్టి పై కెగరగలదు అన్నది రాజకీయ వర్గాల్లో సామాన్య ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

- అంతెత్తుకు సాధ్యమేనా
- చాపకిందనీరులా బిజెపి
- కాంగ్రెస్‌ఓట్లకూ గండి?
- బిఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరం




### నినాదాలకే పరిమితమా?..

ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు చేసిన ప్రచారంలో ప్రధానంగా స్థానిక, స్థానికేతర నినాదం, ఎస్సీ నియోజకవర్గం కావడంతో ఉపకులాలయిన మాల మాదిగ వర్గాలుగా చేసిన ప్రచారం పెద్దగా వర్కవుట్‌కానట్లు తెలుస్తుంది. ప్రధాన పోటీ దారుల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ఒక్కడు మాత్రమే మాలవర్గానికి చెందిన వాడుకాగా మిగతా బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్, బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణకుమార్‌లు మాదిగవర్గానికి చెందిన వారు. ఐతే వర్గం ఏదైనా పార్టీ అభిమానానికే కొంత ప్రాధాన్యత లభించినట్లు తెలుస్తుంది. కాగా స్వేరోస్ ప్రభావితం ఉన్న కొన్ని ప్రాంతాల్లో మాదిగ సామాజికవర్గం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వైపే ఎక్కువగా మొగ్గుచూపిసట్లు, మిగతా వారు పార్టీలు వ్యక్తుల లెక్కన చీలిక వచ్చినట్లు భావిస్తుండగా మాలసామాజికవర్గం మాత్రం ఉన్నంత మేరలో తమకున్న ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న భావనతో అత్యదిక శాతం మల్లువైపే మొగ్గుచూపినట్లు తెలుస్తుంది. అంటే ఈ ఎన్నికలో ఫలితాలను ప్రభావితం చేసేంత స్థాయిలో ఉపకులాల ప్రభావం లేనట్లు తెలుస్తుంది. ఇకస్థానికస్థానికేతర అంశంకూడాపెద్దగా ప్రభావితం చూపిన దాఖలాలు లేవు.

బిఆర్ఎస్,బిజెపి అభ్యర్థులు మాత్రమే స్థానికులంటూ ప్రచారం చేసుకోగా అందులో బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అలంపూర్ వాసిగా చిరునామా ఉన్నప్పటికి సిర్పూర్ అసెంబ్లీఎన్నికల్లో కూడా అక్కడ ఇంటి అడ్రస్‌ఇస్తూ స్థానికుడనే నంటూ చివరిదాకా ఇక్కడే ఉంటానంటూ ఇచ్చిన హామీని ప్రత్యర్థులు బలంగా ప్రజల్లోకి తీసుకు పోవడం, అలంపూర్ ప్రజలు అంతగావిశ్వసించకపోవడం ఇతరత్రా కారణాలతో స్థానికనినాదం పెద్దగా వర్కవుట్ కాలేదంటున్నారు. బిజెపి అభ్యర్థి పక్కా లోకల్‌అయినా కాంగ్రెస్ అభ్యర్థి నిజానికి స్తానికేతరుడే అయినా సుదీర్ఘరాజకీయ జీవితం, పరిచయాలు నాగర్‌కర్నూల్ ప్రజలతోనే ఉండటంతో ఓటర్లు నాన్‌లోకల్‌గా పరిగణలోకి తీసుకున్న దాఖలాలులేవు.

### రాష్ట్ర కేంద్ర రాజకీయాలను వేర్వేరుగా..

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతోకాలంగా కేంద్రరాష్ట్రరాజకీయాలను వేర్వేరుగా చూపిస్తు దేశ భద్రత ,ప్రపంచ దేశాల్లో భారత్‌స్థానం తదితర అంశాలపై చేస్తూ వస్తున్న ప్రచారం ఈ ఎన్నికల్లో వర్కవుట్ అయినట్లు భావిస్తున్నారు. కాంగ్రెస్‌సెక్యులరిజం వల్ల హిందువులకు ప్రాధాన్యత తగ్గుతుందని భవిష్యత్‌లో హిందూత్వం ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్న విషయం ప్రజల్లోకి బాగాచొచ్చుకు పోయింది. దీంతో యువత, విద్యావంతులు, ఉద్యోగులు ఇతరకొన్ని వర్గాలు బిజెపివైపే మొగ్గుచూపడం జరిగింది. రాష్ట్రంలో రాక్షస పాలన అంటూ బిఆర్ఎస్‌కు స్వస్థి చెప్పిన ప్రజలు కేంద్రంలో మాత్రం మొది వైపే మొగ్గ చూపడం ఈ ఎన్నికల్లో స్పష్టంగాకనిపించింది. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల ఓట్లు భారీగానే బిజెపివైపు మల్లినట్లు ఓటింగ్ సరళి స్పష్టం చేస్తున్నది. బిజెపి తరపున పెద్దగా వ్యక్తిగత ప్రచారం నిర్వహించకున్నా నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని పట్టణాల్లో అదికశాతం, పల్లెల్లో సైతం స్వచ్చందంగా ప్రజలు బిజెపివైపు మొగ్గుచూపినట్లు తెలుస్తుంది.

### చావకిందనీరులా బిజెపి..

అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంటు ఎన్నికలలో ప్రచారంలో గానీ అభ్యర్థుల పరిశీలనలోగానీ పరిస్థితులు భిన్నంగా ఉంటాయన్నది వాస్తవం ఐతే అసెంబ్లీపార్లమెంటు ఎన్నికల మధ్య సమయం పెద్దగా గ్యాప్‌లేకపోవడంతో అసెంబ్లీ ఫలితాల ప్రభావం పార్లమెంటు ఎన్నికలపై కూడా ఉండే అవకాశాలుంటా యంటున్నారు. ఈ క్రమంలో ఒకసారి పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సెగ్మెంట్‌లో అట్టడుగు స్థాయిలో ఓట్లు సంపాదించుకున్న బిజెపిఈ ఎన్నికల్లో మాత్రం ఎవ్వరూ ఊహించని విదంగా చాపకిందినీరులా దూసుకుపోయినట్లు భావిస్తున్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీసెగ్మెంట్లలో ఐదింటిలో కాంగ్రెస్ విజయంసాదించగా బిఆర్ఎస్ రెండు చోట్ల మాత్రమే విజయం సాదించగల్గింది. ఈ రెడు విజయాల వెనుక కూడా పలు కారణాలున్నాయి. ప్రస్తు పార్లమెంటు ఎన్నికల్లో పరిశీలిస్తే బిఆర్ఎస్ గెలుపొందిన రెండు నియోజకవర్గాల్లో ఈ సారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉండే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఒక నియోజక వర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు సహకరించినందుకు ప్రతిగా ఈసారి ఆఓట్లు గతంలో సహకరించిన పార్టీకి బదలాయింపు జరిగాయన్న వార్తలు వెలువడుతున్నాయి. అక్కడ బిఆర్ఎస్ స్థానంలో బిజెపిదే పైచేయి కావచ్చన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. ఇక మరో నియోజకవర్గంలో అన్ని తానై ఒంటి చేత్తో గెలుపు సాదించిన నేత ఈసారి వివిధకారణాలతో ఆస్థాయిలో కృషిచేయలేదని, దీంతోపాటు మిగతా 2లో

## వనపర్తి నియోజకవర్గం
# ఎవడబ్బ సొత్తు కాదు

- బీఆర్ఎస్, బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా... కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు
- రెండు పార్టీలు ఏకమై ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను బలి చేశారు
- పోలింగ్ రోజు ఉదయం 9 గంటల తరువాత బీఆర్ఎస్ ఏజెంట్లు ఎందుకు మాయమయ్యారు
- ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల్లో రిపీట్ కానున్నాయి
- మాజీ ఎమ్మెల్యేవి కడుపులో కత్తెర్లు... నోట్లో చక్కెర్లు
- అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన నువ్వు ... పార్లమెంట్ ఎన్నికలకు ఎందుకు దూరంగా ఉన్నావు
- ప్రత్యేక ప్రణాళికతో వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం
- నవంబర్ 30 లోపు కాంగ్రెస్‌లో ఉన్న వారికే పదవులు
- వారికే బీ ఫామ్స్ ఇచ్చి... గెలిపించుకుంటాం
- పక్కా డాక్యుమెంటేషన్‌తో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు
- విలేఖర్ల సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గ ప్రజలు అవినీతి అక్రమాలను కుళ్లు రాజకీయాలను ఆత్మ వంచనను సహించరు. అందుకే విచ్చలవిడిగా అవినీతికి పాల్పడిన ఓ వ్యక్తిని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటికి పంపించారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్ధతుతో గెలుపొందుతే మాజీ మంత్రి ఒకరు మతి భ్రమించి మాట్లాడుతున్నారని వనపర్తి నియోజకవర్గం ఎవడబ్బ సొత్తు కాదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి నందిహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోటీలో ఉంచి బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ తో బీఆర్ఎస్ కుమ్మక్కై మిగతా 2లో

# స్ట్రాంగ్ రూమ్‌లోకి ఈవీఎంలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌లో పోలైన ఈవిఎంలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగింది. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే కొడంగల్, నారాయణ పేట, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈ..విఎం. లన్నింటిని పాలమూరు యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్, లైబ్రరీ బ్లాక్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్,ఇండోర్ స్టేడియం, ఫార్మాస్యూటికల్ బ్లాక్ లోని భవనాల్లో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్, జిల్లా ఎస్.పి. హర్షవర్ధన్‌ల ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈ.వి.ఎం.లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు చుట్టూ మొత్తం పూర్తిగా కేంద్ర బలగాల భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవిఎంలు అన్ని మంగళవారం ఉదయం వరకు పాలమూరు యూనివర్సిటీకి చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## - దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర,( కౌకుంట్ల )మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన దేవరకద్ర నియోజకవర్గం లోని వివిధ మండలాల ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, మహిళలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో బాపూజీ నగర్, కాలానికి చెందిన టీవీఎస్ షో రూమ్ యజమాని మహేష్ గౌడ్ వయస్సు 39 సం,, విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. తన సొంత ఇంటి నిర్మాణంలో క్యూరింగ్ కోసం నీటిని పడుతుండగా మోటార్ కు విద్యుత్ షాకు గురై అక్కడక్కడ మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తము మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ, వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గత రెండు మూడు సంవత్సరాల నుంచి ధరూర్ మండల కేంద్రంలో బిక్షాటన చేసుకుంటూ మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు గుర్తు తెలియని మగ మనిషి వయసు 46 అందజా దరూర్ బస్టాండ్ నుండి 108 అంబులెన్సు లో గద్వాల హాస్పిటల్ కు తీసుకు వస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు శవం మార్చురీ రూంలో పెట్టడమైనది .ఆచూకీ తెలిసిన వారు ధరూర్ ఎస్ఐ ను సంప్రదించండి. 87126 70293. ధరూర్ పోలీసు.

## బలుసు పల్లిలో ఘనంగా బొడ్రాయి బోనాల పండుగ వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని బలుసుపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఘనంగా బొడ్రాయి బోనాల పండుగ వేడుకలను జరుపుకున్నారు.గ్రామంలోని మహిళలు. ప్రతి ఇంటి నుండి. అనవైతిగా మట్టికుండలో బోనం కుండ చేసుకొని తీపి నైవేద్యాలు వండుకొని. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నూతనంగా నిర్మించినటువంటి బొడ్రాయి. పండుగ వేడుకలను ఈసారి కూడా అదే విధంగా. మహిళల ప్రతి ఇంటి నుండి తీసుకువచ్చి బోనాలను. బుడ్రాయి చుట్టు తిరిగి తమ పిల్లాపాపలను గ్రామ ప్రజలను సల్లంగా దీవించాలంటూ వేడుకొనే ఘనంగా బొడ్రాయి బోనాల పండగ చేసుకున్నారు.



# ఢీ అంటే ఢీ

(మొదటిపేజీ తరువాయి)

స్థానికుడినన్న బిఆర్ఎస్ అభ్యర్థికి ఆస్థాయిలో మద్దతు లభించలేదంటు ఆన్నారు. ఇక్కడ కొంతమేర బిజెపికి ఓటు బ్యాంక్ పెరిగే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు. ఇక మిగతా నియోజకవర్గాల పరిస్థితికివస్తే కల్వకుర్తిలో రెండో స్థానంలో ఉన్న బిజెపిఓటు బ్యాంకు బాగా పెరిగే అవకాశాలున్నాయి.ఐతే ఆ ఓట్లు కాంగ్రెస్ కాన్న బిఆర్ఎస్కు చెందినవే ఎక్కువగా మైనస్ కావచ్చంటున్నారు. అలా జరిగితే ఇప్పటికే మూడవస్తానంలో ఉన్న బిఆర్ఎస్ పరిస్థితి మరింత దిగజారే అవకాశాలున్నాయి. కాంగ్రెస్పార్టీ ఓట్లు కూడా బిజెపికి పడే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు. ఐతే ఇది కాంగ్రెస్ మెజారిటీని ఏమేరకు తగ్గించగల్తుతుం దన్నది ప్రశ్నార్ధకంగా మారింది. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో సైతం బిజెపికి సైలెంట్ ఓటింగ్ బాగా జరిగింది. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో నామ మాత్రంగా ఉన్న బిజెపి అనూహ్యంగా తన ఓటుబ్యాంకును పెంచుకోగల్గుతుంది. బిఆర్ఎస్లో నాయకత్వలోపం ప్రస్తుం ఉన్న నేత ఎప్పుడు పార్టీ మారుతాడో నన్న అభద్రతా భావంతో పార్టీలోని కొందరు ప్రజా ప్రతినిధులు అవసరమైతే తామూ పార్టీ మారితే ప్రత్యామ్నాయంగా కనిపించే బిజెపివైపే మొగ్గ చూపినట్లు, పరోక్షంగా ఓటర్లకు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. కొన్ని మండలాలలో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు కాంగ్రెస్వైపు వెల్లారు. అక్కడ అవకాశంలేని వారు బిజెపిలో చేరారు. అలా కూడాఇక్కడ బిఆర్ఎస్కు గతంలోకన్నా ఓట్లు తగ్గే అవకాశాలు లేకపోలేదన్న భావనవ్యక్త మవుతుంది.నేతలు పార్టీలు మారినా బిఆర్ఎస్పై ప్రజల్లో ఇంకా మిగిలి ఉన్న అభిమానం ఏమేరకు పార్టీ ఓట్లను నిలువరించగలదో చూడాల్సి ఉంది. స్థానికంగా బిజెపి అభ్యర్థి లేకపోవడంతో పార్టీక్యాడర్ ఎవరికి తోచిన విధంగా వారు ఓట్లు వేశారు.అందులో అదికశాతం బిఆర్ఎస్పై ఉన్న కోపంతో కాంగ్రెస్వైపే మొగ్గు చూపారు.ఈసారి వారి ఓట్లు వారికివేసుకుంటే కాంగ్రెస్ఓట్ల శాతం తగ్గే అవకాశం ఉంది.మరి బిఆర్ఎస్నుండి వచ్చిన క్యాడర్ ఏమేరకు కాంగ్రెస్ఓటు బ్యాంకుతగ్గకుండా చేయగలదోచూడాల్సి ఉంది. కొల్లాపూర్,అచ్చంపేట నియోజకవర్గాల్లో సైతం వివిధ వర్గాలు బిజెపివైపు మొగ్గుచూపడంతో కాంగ్రెస్,బిఆర్ఎస్లలో ఏపార్టీకి ఎక్కువగా నష్టం వాటిల్లుతుందో తేలాల్సి ఉంది.బిజెపికి కొంత పట్టున్న వనపర్థిలో గత ఎన్నిల్లో కాంగ్రెస్పై ప్రేమకన్నా బిఆర్ఎస్ నేతపై ఉన్న వ్యతిరేకత ఎక్కువ ఓటుబ్యాంకుతెచ్చిపెట్టింది. ఈసారి ఆపరిస్థితి ఉండే అవకాశాలుత క్కువేనంటున్నారు.

***బిజెపి ఏ స్థానంలో ఉండనుంది?..***

అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో పరిస్థితులు, ప్రభావితాంశాలలో ఎంతో తేడా ఉంటుంది. ఐతే ఈ తేడా పార్లమెంటుపరిధిలో అట్టడుగులో ఉన్న బిజెపిని ఏస్థాయికి తీసుకు పోగల్గుతుందన్నది ప్రధానాశంగా మారుతుంది. ప్రభావితాంశాంలను ఓటర్ల మార్పును పక్కన బెట్టి గత అసెంబ్లీ ఎన్నికలతో విశ్లేషిస్తే పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రదానపార్టీలయిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ ఆరులక్షలకు పైచిలుకు ఓట్లతో ప్రథమస్థానంలో ఉండగా ఐదులక్షల ఓట్లతో బిఆర్ఎస్ ద్వితీయ స్థానంలో, లక్షపై చిలుకు ఓట్లతో బిజెపి మూడవ స్థానంలో నిలిచింది. లక్ష ఓట్లు కాంగ్రెస్ సాదించగల్గింది. ఈ ఎన్నికల్లో నిర్ద్వందంగా బిజెపి బలం అనూహ్యంగా పెరినట్లు భావిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ఓట్లకు గండి పడే అవకాశాలున్నా ఏమేరకు ఆరెండు పార్టీలకు నష్టం వాటిల్లనుంది. ఆరు,ఐదు లక్షల మెజిరిటీని తలదన్నే స్థాయిలో లక్ష ఓట్లు పొందిన బిజెపి ఎదగగలిగే పరిస్థితి ఉందా అన్న ప్రశ్న రాజకీయవర్గాలతోపాటు సామాన్యుల్లో వినిపిస్థున్నది.

# ఎవడబ్బ సొత్తు కాదు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు జరిగిన 13వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 9 గంటలకే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పోలింగ్ ఏజెంట్లు బయటికి వచ్చి మౌనంగా ఉండడంలో అర్థం ఏమిటని పోలింగ్ కేంద్రం సమీపంలో కూడా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కనిపించకపోవడానికి అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆరు నూరైనా ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలే జూన్ 4వ తేదీన వెలువడే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రిపీట్ కానున్నాయని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్, మల్లు రవి గెలుపును ఎవరు ఆపలేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కడుపులో కత్తెర్లు, నోట్లో చక్కెర్లు అన్న విధంగా విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని జీవితాంతం వారికే ఎమ్మెల్యే పదవులు రాసిచ్చినట్లుగా నోటికొచ్చినట్లు పిచ్చి పిచ్చి కూతలు కూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఓ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే అప్పట్లో ప్రచారం చేసి ఎన్నికల ఫలితాలలో కంగుతిన్న ఆయన పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఎందుకు దూరంగా ఉన్నట్లో ప్రజలకు వివరించాలని ఆయన హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో పాటు సీపీఐ, సీపీఎం పార్టీల మద్ధతు కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి చాలా తక్కువ సమయం ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మున్సిపాలిటీలోని వార్డుల్లో పర్యటించలేకపోయానని పార్లమెంట్ ఎన్నికల్లో గుడ్ మార్నింగ్ పేరుతో నియోజకవర్గంలోని 60వేల మందిని కలిసి ఓటు అభ్యర్థించానని ఆయన తెలిపారు. వనపర్తి నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తానని, ఇప్పటికే మేజర్గా పెండింగ్లో ఉన్న పనులపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిశానని, నియోజకవర్గంలో రూ.250 కోట్ల పనులకు సంబంధించిన నిధుల మంజూరు లేకుండానే పనులు చేయించారని జీవితకాలం తానే ఎమ్మెల్యేగా ఉంటానన్న దీమాతో పనులు చేయించడం వల్ల కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురయ్యారని, ఒక్కొక్క సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ముందున్న కార్యకర్తలకే పదవులు వస్తాయని, ఎమ్మెల్యేగా తానేబీ ఫామ్స్ తీసుకువచ్చి నిజమైన నిఖర్సైన కార్యకర్తలనే పోటీలో ఉంచి గెలిపించుకుంటామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన ఓ వ్యక్తి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో తీవ్రమైన పొరపాట్లు చేశారని, ఎలాంటి డాక్యుమెంటేషన్ లేకుండానే తహసీల్దార్ తో సంతకాలు చేయించి పట్టాలు ఇచ్చారని కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల్లో ఎలాంటి పేపర్స్ లేకుండానే పట్టాలు ఇవ్వడం దుర్మర్గమని, వనపర్తిలో పక్కా డాక్యుమెంటేషన్ తో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు భాషా నాయక్, ఖిల్లాఘణపురం మండల కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, వహీద్, ఎల్ఐసి కృష్ణ, ఉమ్మళ్ల రాములు, సత్యశీలా రెడ్డి, లతీఫ్ ఉన్నారు.

# ఆటో బోల్తా మహిళా దుర్మరణం

**చారకొండ, మేజర్న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలం శిరుసనగండ్ల సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడి ఓమహిళా మృతి, 13 మంది మహిళలకు గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన కథనం ప్రకారం నల్గొండ జిల్లా డిండి మండలం రుద్రాయిగుడెం గ్రామానికి చెందిన 14 మంది మహిళా కూలీలు ఆదే గ్రామానికి చెందిన చందు అటోలో మిరపతోట ఏరడానికి వెళ్లేవారు. రోజులాగే అటోలో 14 మంది మహిళా కూలీలు ఉదయం 6 గంటలకు మిరపతోట ఏరడానికి శాంతిగుడెం వెళ్లారు. తిరిగి గ్రామానికి వెళ్తుండగా మధ్యాహ్నం 1,30 గంటలకు మండలంలోని శిరుసనగండ్ల సమీపంలోని మూలమలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఆరేకంటి వెంకటమ్మ (54) తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు 108కు ఫోన్ చేయడంతో సంఘటన స్థలానికి వచ్చిన అంబులెన్సులో తీవ్రగాయాలనైన ముగ్గురిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగత 10 మంది మహిళలకు గాయాలు కావడంతో చారకొండలోని ఓప్రథమ చికిత్సలయానికి తరలించారు. మృతి చెందిన వెంకటమ్మకు భర్త కృష్ణయ్య (వికలాంగుడు), ఇద్దరు కుమారులు రవి, దేవేందర్ లు ఉన్నారు. ఆటో డ్రైవర్ పరారిలో ఉన్నాడు. మృతురాలి కుమారుడు రవి ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ చందుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ వెంట కానిస్టేబులు హరిలాల్ ఉన్నారు.



## ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :** భగీరథ మహర్షి జయంతి వేడుకలు శ్రీరంగాపురం మండల కేంద్రంలో మంగళవారం సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భగీరథ మహర్షి విగ్రహానికి సంఘం సభ్యులు పూల మాల వేసి నివాళులర్పించారు. మాజి ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్ మాట్లాడుతూ పట్టుదలకు త్యాగానికి మారుపేరు భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం అని పేర్కొంటారన్నారు. గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహర్షి మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాణకోటి కష్టాలు కూడా తీర్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని ఆయన పేర్కొన్నారు. సగర కులస్తులకు గుర్తింపు రావడానికి భగీరథ మహర్షి మూల పురుషుడ న్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు గుంటి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, గుంటి రవి, గుంటి వెంకటేష్, గుంటి మహేష్, గుంటి తిరుపతయ్య, గుంటి రంగస్వామి చీర్ల విజయభాస్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పైపుల లీకేజ్ వృథాగా పోతున్నా నీళ్ళు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయపేట జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కనే పైపు లీకేజీ, చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కాలేజ్ ముందు చాలా రోజుల నుండి ప్రతి రోజూ నీళ్ళు రోడ్ పై వృధాగా పోతుంది. అధికారులు, పాలకులు పట్టించుకునే నాధుడే లేడు అని స్థానికులు చెబుతున్నారు.

## శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలం పేరూర్ గ్రామంలో సగర సంఘం కార్యలయం నందు శ్రీ భగిరథ మహర్షి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సగర సంగం ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఒంటి కాలుపై కఠోరమైన తపస్సు చేసి పరమశివుని ఒప్పించి మెప్పించి భూమండలం పై ఉన్న జీవకోటికి ప్రాణాధారమైన పవిత్ర గంగను దీవి నుంచి భూవికి తీసుకొచ్చినది భగీరథుడు అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సగర సంఘం అద్యక్షుడు శ్రీ యం.రాంచంద్రయ్య ,మహబూబ్ నగర్ జిల్లా సగర సంఘం ఉపాద్యక్షుడు శ్రీ ఆర్. సి.శ్రీ నివాస్ సాగర్, మాజీ అద్యక్షుడు చిలుక ఆంజనేయులు, కార్యదర్శి ఆర్. బి.శ్రీ నివాసులు,ఉపాద్యక్షుడు గౌని వెంకటయ్య, పెద్దలు యం.మేగనాథ్, ఆర్. బి.కృష్ణయ్య, ఆర్. బి సత్యనారాయణ, గౌని రవిసాగర్,యువకులు జి అరుణ్, జి సాయికుమార్, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**పాలమూరు మేజర్న్యూస్:** తెలంగాణరాష్ట్ర సాధకులు,విద్యార్థి ఉద్యమ నాయకుడు, విద్యావంతుడు డా పిడమర్తి రవి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లుపంపిణి చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మెట్టు యదన్న, ఉపాధ్యకులు రామలింగం, నాయకులు, కొత్త పల్లి కృష్ణ, కుమార్,అరున్ కుమార్,వెంకట్ రాములు, విజయ్, శాంతయ్య, మచ్చునపల్లి నర్సింహా, చిన్నకేశవులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రతలో పత్తిసాగుపై అవగాహన



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** రాబోయ్యే వానాకాలం సీజన్లో అధిక సాంద్రతలో పత్తిసాగుపై వివిధ విత్తన సంస్థల ప్రతినిధులతో అవగాహన, పరస్పర చర్చ నిర్వహించినట్లు కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తిసాగులో ముఖ్యమైన యాజమాన్యం గురించి విపులంగా వివరించారు. సాగుకు సంబంధించిన అవరోదాలు, వాటికి పరిష్కారాల గురించి పరస్పరం విత్తన సంస్థల ప్రతినిధులతో చర్చించినట్లు పేర్కొన్నారు. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తిసాగు చేపట్టే అవకాశం ఉన్నందున్న డిమాండ్ కు తగినట్లుగా నాణ్యమైన విత్తనాలను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం పత్తి విత్తనాలను న్యూమాటిక్ ప్లాంటర్ను ఉపయోగించి విత్తుకోవడం సులభతరమే కాకుండా లాభదాయకమని అన్నారు. వ్యవసాయం రంగంలో రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై క్షేత్రస్థాయిలో రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఓశైల, డాక్టర్ బి.రాజశేఖర్, విత్తన సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

# ముగిసిన సేవకుల జ్ఞానానంద్ అంత్యక్రియలు

## - నివాళులు అర్పించిన డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మార్చి 17వ తేదీన చైనాలో మృతి చెందిన రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ భౌతిక కాయం మల్లేపల్లి గ్రామానికి చేరుకోవడంతో... కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల సమాచారం తెలుసుకున్న డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, కుచ్చర్కల్ ఆనంద్ గౌడ్, గుమ్మడవెల్లి అచ్చయ్య, వనపర్తి సత్తయ్య తదితరులు మంగళవారం భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవకుల జ్ఞానానంద్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు.

# వైభవంగా రథోత్సవం





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని మురహరి దోడ్డి గ్రామంలో శ్రీ మారెమ్మ అవ్వ జాతర పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం భక్తులు వైభవంగా అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతర మహోత్సవ వేడుకలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిద్దార్థ్ రెడ్డి,రాజప్ప గౌడ, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, రాకేష్, తిమ్మప్ప,దేవప్ప, నాగేశ్వర రావు,ఆనంద్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవా సదన్ కార్యక్రమాలను విస్తృతం చేయాలి

## - జిల్లా న్యాయ సేవా సదన ఇన్చార్జి కార్యదర్శి ఇందిర



పాలమూరు మేజర్ న్యూస్ : జిల్లా న్యాయ సేవాసదన కార్యక్రమాలను విస్తృతం చేయాలని జిల్లా ఇన్చార్జి కార్యదర్శి ఇందిర అన్నారు. మంగళవారం ఆ సంస్థ కార్యాలయంలో పార లీగల్ వాలంటీర్స్, మరియు ప్యానల్ అడ్వాకేట్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కు సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కార్యదర్శి ఇందిరా మాట్లాడుతూ పార లీగల్ వాలంటీర్లు,లీగల్ ఎయిడ్ న్యాయవాదులు సహకారంతో న్యాయ సేవా సదన్ కార్యక్రమాలను ప్రణాళిక బద్దంగా చేపట్టాలన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు ఉన్నటువంటి చట్టాలను గురించి తెలియచెప్పేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. ప్యానల్ అడ్వకేట్స్ మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులతో వారి పని తీరు, లీగల్ ఎయిడ్ కేసుల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు పుట్టపాగా రఘుపతి, యోగేశ్వర్ యాదవ్, మల్లారెడ్డి , శ్రీ రాజేష్ , ప్యానల్ న్యాయవాదులు, పార లీగల్ వాలంటీర్స్, సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీ స్ట్రాంగ్ రూంలలో ఈవిఎంలను భద్రపరచడం జరిగింది

## -కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు షెవాం గ్ గ్యాచో భూటియా

**నారాయణపేట, మేజర్ న్యూస్ :** సోమవారం (13 మే) జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో పోలైన ఈవిఎంలను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని పాలమూరు యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరచడం జరిగింది. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే కొడంగల్, నారాయణపేట, మహబూబ్నగర్, జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్, షాద్నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎం లన్నింటిని పాలమూరు యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్, లైబ్రరీ బ్లాక్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్,ఇండోర్ స్టేడియం, ఫార్మాస్యూటికల్ బ్లాక్ లోని భవనాల్లో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు షెవాం గ్ గ్యాచో భూటియా సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్,జిల్లా ఎస్.పి. హర్షవర్ధన్ ల ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది.ఈ.వి.ఎం.లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తో పాటు చుట్టూ మొత్తం పూర్తిగా కేంద్ర బలగాల భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవిఎంలు అన్ని మంగళవారం ఉదయం వరకు పాలమూరు యూనివర్సిటీ కి చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్,శివేంద్ర ప్రతాప్ తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీ ల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మల్దకల్ మండల కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషికి, ప్రయత్నాన్నికి భగీరథుడు మారు పేరు అని సంకల్పం ఉంటే సాధించలేనిది లేదు అని గంగను భువికి తెచ్చి నిరూపించారని అన్నారు. మహానుభావుల కృషిని యువత ఆదర్శంగా తీసుకుని అద్భుతాలు సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కెర నాగరాజు, వను భాయరాముడు, మనోహర్, కృష్ణమూర్తి, కృష్ణయ్య, మల్దకల్, శ్రీను, ప్రతాప్, రాముడు, తిరుమల్, ఈరన్న, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య



**నవాబ్ పేట మేజర్ న్యూస్..**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మండల కాంగ్రెస్అధ్యక్షుడు రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన నవాబ్ పేట మండల ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, బ్లాక్ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు అపర భగీరథుడు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దివి నుంచి భూమికి గంగను తీసుకువచ్చిన అపర భగీరథుడు అందరికీ ఆదర్శప్రాయుడని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం భగీరథుడి జయంతి సందర్భంగా సాగర సంఘం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నారాయణ్ దుర్గా రెడ్డి



**చారకొండ మేజర్న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గా మండలంలోని సిరుసనగండ్ల గ్రామానికి చెందిన నారాయణ్ దుర్గా రెడ్డి నియమితులయ్యారు. టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు ఎస్ కి గౌడ్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ నారాయణ్ దుర్గా రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడుతూ తనను రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించినందుకు సీఎం నిర్మల రేవంత్ రెడ్డి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ఈ ప్రాంత అభివృద్ధికి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నారాయణ దుర్గా రెడ్డి ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరుసనగండ్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిందితునికి జైలు శిక్షతో పాటు జరిమానా -ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మేజర్ న్యూస్:** మంగళవారం నారాయణ పేట జిల్లా కోర్టు లో అనూహ్య తీర్పు ఇచ్చింది. కేసు వివరాలకు వచ్చినట్లయితే బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో 27.02.2019 రోజున మేకల హనుమంతు భార్య మేకల లక్ష్మి (35) గౌతమ్ నాగర్, ఫిలింనగర్, హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. లక్ష్మి భర్త హనుమంతు 27.02.2019 నాడు ఉదయం 9 గంటలకు ఛాతిలో బాగా నొప్పి వస్తుందని వెంటనే తన భర్తని దగ్గర్లోని అపోలో హాస్పిటల్స్ కి తీసుకువెళ్ళింది. అయితే అక్కడ చికిత్స చేస్తున్న డాక్టర్స్ అప్పటికే లక్ష్మీ భర్త మరణించాడు అని తెలిపారు. భర్త మరణించిన వార్త తన చుట్టాలకు తెలియగా వెంటనే వారు అపోలో హాస్పిటల్ కి చేరుకున్నారు. అయితే లక్ష్మి వారి బంధువులు చెప్పిన వివరాల ప్రకారం విషయం ఏంటంటే తేదీ 26.2.2019 నాడు ఉదయం 10 గంటలకు తన భర్త హనుమంతు అలాగే బంధువులు అందరూ కలిసి కాశి అనే బంధువు నారాయణపేట జిల్లా లింగంపల్లి, జాతరలో దావత్ ఇవ్వగా అందరూ కలిసి వెళ్ళినారు. అక్కడ సాయంత్రం 8 గంటలకు అందరూ మద్యం సేవించి ఉన్న సమయంలో తన భర్తను మర్ల లక్ష్మయ్య కొడుకు శీను (40 ) అనే వ్యక్తి భర్త హన్మంతు కి కొంత డబ్బులు ఇవ్వవలసి ఉండగా అతని అడగగా మాట మాట పెరిగి మార్లా శీను లక్ష్మి భర్తని మూడుసార్లు ఛాతి పై గట్టిగా కొట్టగా లక్ష్మి భర్త అదే రోజు రాత్రి 11:45 నిమిషాలకు మ ఇంటికి చేరుకున్నాడు అప్పటినుండి నా భర్త ఛాతిలో నొప్పిగా ఉందని భార్య లక్ష్మి తో చెప్పినాడు. మరుసటి రోజు ఉదయం మళ్లీ నొప్పిగా ఉన్నట్లు భార్య లక్ష్మి కి చెప్పడం తో వెంటనే అపోలో హాస్పిటల్స్ కి తీసుకువెళ్లగా అప్పటికే తన భర్త చనిపోయాడని తెలిసి లక్ష్మి భర్త మరణానికి కరమైన మార్ల శీను పై చట్టరీత్య చర్య తీసుకోవాలనే ఫిర్యాదు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఆ సంఘటన నారాయణపేట పరిధిలో జరిగినందున ఇట్టి కేసును నారాయణపేట పోలీసు స్టేషన్ కి పంపగ అప్పటి నారాయణపేట ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేయగా, అప్పటి సిఐ సంపత్ కుమార్ కేసు పరిశోధన చేసి చార్జీట్ నమోదు చేయగా ప్రస్తుత ఎస్సై వెంకటేశ్వర్లు , సిఐ శివ శంకర్ ఆదేశాల మేరకు శ్రీ మురళీకృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప లు కోర్టులో వాదనలు వినిపించగా ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్, అబ్దుల్, హెచ్ జి, ఎండి మీర్జా సాక్షులకు సుమన్సు సర్వ్ చేసి సాక్షులను బ్రీఫింగ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా మంగళవారం రోజు నేరస్తుడైన మర్లా శీను పై నేరము రుజువైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శిక్ష ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## స్టేట్ టాపర్ తేజస్వినిని సన్మానించిన దళిత సంఘాల నాయకులు



**ఐజ మేజర్న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో లయోలా హై స్కూల్ విద్యార్థిని పర్థిపురం గ్రామానికి చెందిన గట్కా రాములు శారద కూతురు తేజస్విని 2023-24 సంబంధించిన పదవ తరగతిలో %+ుూా% 10/10 గ్రేడ్ సాధించిన అమ్మాయిని ఐజ మండల దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ నాయకులు శాలువా కప్పి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల వారు ఉన్నత చదువులు చదువుతున్నారని అంబేద్కర్ భారత రాజ్యాంగని రాకపోతే మనం ఏమై పోయే వాళ్ళము ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఇలాంటి ఫలాలు సద్వినియోగం చేసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ అమ్మాయికి గురుకుల సి. ఓ. ఈలో సీటు రావడం కూడా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అలాగే టిఆర్ఎస్ నాయకులు స్వీట్ రాందాస్ అంబేద్కర్ లా గొప్ప చదువులు చదివి, తల్లిదండ్రులక, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు టిఆర్ఎస్ నాయకులు అంజి బాబు అశ్వమారప్ప పర్థిపురం గ్రామంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండల కేంద్రంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**ఎర్రవల్లిమేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా భగీరథ జయంతిని జరుపుకున్నారు. సగరులు మాట్లాడుతూ భగీరథుడు గంగను భూమికి తీసుకువచ్చిన మహా ముని హిందూ సాహిత్యంలో ఇక్ష్వాకు రాజ వంశానికి చెందిన పురాణ రాజు అని పవిత్రమైన గంగానదిని స్వర్గం నుండి భూమి పైకి తపస్సు చేయడం ద్వారా తీసుకువచ్చిరు అన్నారు. భగీరథుడు మహా జ్ఞాని పరోపకారానికి పెట్టింది పేరు దీక్షకు సహనానికి ప్రతిరూపం ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారిని భగీరథునితో పోలుస్తారు అన్నారు. ఈభగీరథజయంతి కార్యక్రమంలో మండలం కోశాధికారి కరడ రవి సగర జోగులాంబ గద్వాల జిల్లా సగర సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్రవల్లి జోగుల రవి పెద్ద లక్ష్మన్న రాగన్న వెంకటన్న రాముడు. గోపి.అంజి. రఘు సాగర్. రాజేష్ దశరథం సాగర్ జమ్మన్న పర్ష పరశురాముడు వెంకటన్న ఆంజనేయులు పర్ష మధు వీరేష్ రామకృష్ణ వీరేష్ పరశురాముడు తిమ్మప్ప గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ప్రమాద బాధితురాలని పరామర్శించిన మేఘా రెడ్డి.!



**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని నాగసానిపల్లి గ్రామంలో గత వారంరోజుల క్రితం ఉపాధి హామీ కూలీ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు పనిచేస్తూ కింద పడ్డటువంటి గొల్లవాళ్ళ గోవిందమ్మ అనే బాధితురాలని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే బాధితురాలితో మాట్లాడుతూ గోవిందమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మీకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మీకు ఎటువంటి చికిత్స చేయించడానికి అయినా నేను ముందుంటానని ఎమ్మెల్యే బాధితురాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న,మండల ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వరన్న, మండగిరి రాజశేఖర్ యాదవ్, మండగిరి చిన్న గోవిందు, గొల్లవాలా పరశురాముడు,గొల్లవాలా తిరుపతయ్య, లోకేష్ మరియు శేఖర్ నాగసానిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఓటర్ల సంఖ్య, పోలైన ఓటర్ల వివరాలు

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** సోమవారం జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధి లో జరిగిన ఓటింగ్ లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 307 పోలింగ్ కేంద్రాల్లో 273863 ఓట్ల గాను 182552 ఓట్లు నమోదు కాగా 66.66% పోలింగ్ నమోదు కాగ గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాల్లో 256637 ఓట్ల గాను 192300 ఓట్లు నమోదు కాగా 74.93% పోలింగ్ నమోదయింది. అల్లంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 291 పోలింగ్ కేంద్రాల్లో 240063 ఓట్ల గాను 177780 ఓట్లు నమోదు కాగా 74.06% పోలింగ్ నమోదయింది. నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల్లో 236094 ఓట్ల గాను 160394 ఓట్లు నమోదు కాగా 67.94% పోలింగ్ నమోదయింది. అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 339 పోలింగ్ కేంద్రాల్లో 247729 ఓట్ల గాను 161301 ఓట్లు నమోదు కాగా 65.11% పోలింగ్ నమోదయింది. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాల్లో 244405 ఓట్ల గాను 177226 ఓట్లు నమోదు కాగా 72.51% పోలింగ్ నమోదయింది. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 282 పోలింగ్ కేంద్రాల్లో 239463 ఓట్ల గాను 155917 ఓట్లు నమోదు కాగా 65.11% పోలింగ్ నమోదయింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 2057 పోలింగ్ కేంద్రాల్లో 1738254 మంది ఓట్ల గాను 1207469 మంది ఓట్లు నమోదు కాగా 69.46% పోలింగ్ నమోదయింది.

## భగీరథుని స్ఫూర్తితో ముందుకు సాగాలి

### - ఎంపీటీసీ ఏ విజయలక్ష్మి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి భగీరథ మహర్షి లోకానికి అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను మండల సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశ గంగను తన కఠోర దీక్షతో మెప్పించి భూమికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు అని ప్రతి వ్యక్తి మరొక వ్యక్తికి సహాయకారిగా ఉంటూ తాము నివసిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సగర సంఘం కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ తల్లికొడుకులకు గాయాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న తల్లి రాత్లావత్ దేవి, కొడుకు సందీప్ నాయక్లకు గాయాలయ్యాయి. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెల్గొండ తాండకు చెందిన రాతావత్ దేవి, భర్త సక్రునాయ క్లలు అనారోగ్యంతో బాధపడుతున్న కొడుకు సందీప్ నాయకన్ను మండల కేంద్రంలో ఆసుపత్రికి బైక్ పై ఎక్కించుకొని వస్తున్నారు. నాగర్కర్నూల్ న ంచి బిజినేపల్లి బస్టాండ్లో కి మలుపు తీసుకుంటున్న అర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు బాధితులు బైక్ ను ఢీకొట్టింది. బైకెపై రాత్లావత్ దేవికి కాలు విరగ్గా, సందీప్ నాయక కు చెయ్యి విరిగింది. బైక్ నడుపుతున్న సక్రు నాయక్కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన గోవిందమ్మను పరామర్శించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూరు మేజర్ న్యూస్ :** నాగసానిపల్లి గ్రామం గ్రామస్థురాలు గోవిందమ్మా ప్రమాదవశాత్తు కాలు కి ప్రమాదం జరగడంతో వనపర్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పరామర్శించడం జరిగింది.వారితోపాటు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ సీనియర్ నాయకులు తాటిపాముల గ్రామయువ నాయకులుయాదగిరి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాలను వెంటనే శిక్షించాలి

### - మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్







**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఉంటున్న రెండవ వార్డ్ కౌన్సిలర్ సుంకరి బాలరాజు పై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పట్టణంలోని సాయిరాం టాకీస్ నుంచి ర్యాలీ నిర్వహించి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలో భాగంగా సుంకరి బాలరాజు ఇంటిపై కాంగ్రెస్ గుండాలు కర్రలతో ఇంట్లోకి వెళ్లి దాడి చేశారని, ఇది ప్రజాస్వామ్యం పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గుండాలు అధికార అహంతో విర్రవీగిపోతున్నారని మండిపడ్డారు. దాడికి పాల్పడ్డ వారిని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అచ్చంపేటలో బిఆర్ఎస్ కౌన్సిలర్ కుటుంబంపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాలు కర్రలతో ఇంట్లోకి వెళ్ళి చితకబాదిన కాంగ్రెస్ పార్టీ రౌడీలు అధికార అహంతో విర్రవీగిపోతున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కుటుంబ సభ్యులపై దాడికి నిరసనగా సాయిరాం థియేటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ, ఆపై పోలీస్ స్టేషన్ ముందు ధర్నా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్

## అకాల మరణం చెందిన డ్రైవర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించిన యూనియన్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖలో డ్రైవర్ గా పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గద్వాలకు చెందిన సూర్య ప్రకాష్ కుటుంబానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయనకు రావాల్సిన బెనిఫిట్స్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ తో చర్చించి ఆయనకు రావాల్సిన పిఎఫ్ , ఏరియర్స్ డబ్బులు 5, లక్షల78 వేల రూపాయలు ఆయన భార్య శ్రీమతి లక్ష్మి కళకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెన్షన్ ఏరియాస్ నష్టపరిహారం అందేలా చేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ భార్య లక్ష్మీ కళ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు భూపాల్ రాష్ట్ర కార్యదర్శి విజయవర్ధన్, రాష్ట ఉపధ్యక్షుడు సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తితో పాటు యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ రాష్ట్రస్థాయి భవన నిర్మాణానికి 50వేల రూపాయలను విరాళంగా లక్ష్మి కళ,ఆమె కుమారుడు పవన్ కళ్యాణ్ మంగళవారం అందజేశారు.

# పట్టణంలో దొంగలున్నారు జాగ్రత్త

### - స్వీయ నియంత్రణతో ప్రజలు అప్రమత్తగా ఉండాలి - ఆభరణాలు ఉంటే బ్యాంకుల్లో పెట్టండి పోలీసుల సూచనలు
### - సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల సహకారం ఇవ్వండి - వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వెల్లడి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** వేసవికాలం ఉష్ణోగ్రతలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండడం చాలా చూస్తుంటాం. రాత్రి వేళలో ఇండ్లలో వేడి గాలి వీస్తుండడంతో కాస్త ఉపశమనమైన దొరుకుతుందని కుటుంబ సమేతంగా ఇండ్ల ముందు ఆరు బయట పడుకుంటే దొంగల బెడద తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి నాలుగు పైసలు వెనకేసుకుని కాస్త వెండి ఆభరణాలు, బంగారు ఆభరణాలు మహిళలు పెట్టుకోవడమే దౌర్భాగ్యం అయిపోయింది. దొంగల బెడద అంతా ఇంతా కాదు వేసవికాలం వచ్చిందంటే చాలు పోలీసులకు సవాల్ విసురుతుంటారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమానికి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజలు స్వీ నియంత్రణ తప్పక పాటించాలని, మహిళలు ప్రధానంగా వారికున్న ఆభరణాలను బ్యాంకుల్లో గాని లాకర్లో గాని దాచుకోవాలని, అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వల్ల ఆపద కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛందంగా దాతలు సహకరించాలని కోరారు. జరుగుతున్న సంఘటన ఉద్దేశించి పట్టణంలో, మండలంలో ప్రచారం చేపట్టారు. అనంతరం ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సగర భగీరథ మహర్షి జయంతి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** సగర భగీరథ మహర్షి మహా జ్ఞాని,పరోపకారానికి పెట్టింది పేరు అని, దీక్షకు, సహనానికి ప్రతిరూపం అని, ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా, అనుకున్నది సాధించాడని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, బిసి కుల సంఘ పెద్దలు, నాయకుల సమక్షంలో ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నయినా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని చెప్పుకుంటామని , దానికి ప్రత్యక్ష దైవంగా భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భువికి తీసుకొచ్చాడనీ శ్రీనివాస్ సాగర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం,దేవరకద్ర బీసీ సమాజ్ నియోజక వర్గ కన్వీనర్ శేఖర్, జంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, రజక రిజర్వేషన్ జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డికె నాయి, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘం నాయకులు గంజి ఆంజనేయులు, రజక రిజర్వేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శివన్న, బీసీ సమాజ్ సభ్యులు సుక్కలి భాస్కర్, మల్లేష్, కోళ్ల రాజు, ఆంజనేయులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో... టెక్ హ్యాక్ -3 పోస్టర్ ఆవిష్కరణ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్కేసర్ మేజర్ న్యూస్ (మే 13): మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ అనురాగ్‌యూనివర్సిటీలో టెక్‌హ్యాక్-3 పోస్టర్ నువిడుదల చేశారు. జూన్ 28 నుండి 30 వరకు షెడ్యూల్ చేయబడిన తెలివితేటలు, సృజనాత్మకతమరియు ఆవిష్కరణల సంక్లిష్టమైన టెక్ హ్యాక్-3ని ప్రారంభిస్తున్నట్లు అనురాగ్ యూనివర్సిటీ ప్రకటించింది. టెక్ హ్యాక్ పోస్టర్ నుడీన్లు డాక్టర్ విజయ్ కుమార్ , డాక్టర్ జి. విష్ణుమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు...




చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక , వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సేహ్నాలు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూముల సీలింగ్ ప్రక్రియలో వికారాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# నేడు వీరభద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (మే 14): తాండూరు మండలం వీరారెడ్డిపల్లి శ్రీవీరభద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేడు నిర్వహిసు న్నట్లు నిర్వహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 4.21 గంటలకు స్వామివారి పల్లకిసేవా, 6.5గంటలకు అగ్నిగుండ ప్రవేశం, ఉదయం 11.21 గంటలకు పార్వతిపరమేశ్వరుల కల్యాణం, సాయంత్రం 6.5గంటలకు రథోత్సవం కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# కోట్ల విలువైన పార్కు స్థలాన్ని కాపాడాలి





**మొదటిపేజీ తరువాయి...** మిగతా మూడు పార్కు స్థలాలు ఖాళీగా ఉండగా, ఒక దానిలో కొంత మంది కూలీలు గుడిసెలు వేసుకొని ఉన్నారని తెలిపారు. ఇంకో పార్కు స్థలం సగానికి పైగా కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారని వివరించారు. ఇవన్నీ పోను ప్లాట్ నెంబర్ 36 కు ఆనుకొని ఉన్న 400 గజాల పైగా ఉన్న పార్కు స్థలంపై కొంత మంది కబ్జా రాయుళ్ల కన్ను పడిందని అన్నారు. ఈ ప్రాంతంలో గజం విలువ రూ.80 వేల పైన ఉండటంతో ఈ స్థలాన్ని ఎలాగైనా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వెల్లడించారు. బండ్లగూడ జాగీర్ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఈ విలువైన పార్కు స్థలంలో కంచెను ఏర్పాటు చేసి, ఈ స్థలంలో లైబ్రరీ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

# కడ్తాల్‌లో విద్యుత్ వైరు తగిలి మహిళ మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 14): కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం ఇంటి ముందు పనచేసుకుంటున్న 40యేండ్ల కూలి మహిళకు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కడ్తాల్ గ్రామానికి చెందిన కోషిక అండాలు (40) మంగళవారం ఉదయం 5గంటల సమయంలో ఇంటిముందు పనిచేసుకుంటుండగా ప్రమాదవశాత్తు ఇంటిముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరు కుడిచేతికి తగలడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. అండాలుకు భర్త మల్లేష్‌తో పాటు ఒక కూతురు శ్రావణి, కుమారుడు సంజయ్ సంతానం ఉన్నారు. ఈ మేరకు ఆమె కుమారుడు సంజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పోస్టుమార్టం నిమిత్తం అండాలు మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# బీజేఎంసీ మాజీ మేయర్‌పై చర్యలు తీసుకోవాలి

## బీజేఎంసీ 17 వ వార్డు కార్పోరేటర్ ప్రతినిధి మద్దెల ప్రేమ్‌గౌడ్



పత్రికలో వచ్చిన యాడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పదవీ పోయినా మేయర్ పదవిలో ఉన్నట్లుగా మే 5 వ తేదీన పత్రిక ప్రకటన ఇవ్వడంపై బీజేఎంసీ 17 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి మద్దెల ప్రేమ్‌గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సీడీఎంఏ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేఎంసీ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ మేయర్ పదవి నుంచి ఎదిగిపోయినా కూడా తాను మేయర్‌లాగా వ్యవహరిస్తున్నారన్నారు. మే 5 వ తేదీన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా ఓ దినపత్రికలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ బీజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అని పత్రిక ప్రకటన వేయించుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఒక బాధ్యత గల పదవిని చేపట్టి ఆ పదవి నుంచి విరమణ పొందిన తర్వాత పత్రికల్లో ఎలా వేయిస్తారన్నారు. ఇలా తన పదవీ బాధ్యతలను తప్పుగా వ్యవహరిస్తున్నందుకు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేసిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 14) : ఈ లోకంలో నిస్వార్థంగా ప్రేమను పంచేది ఓ తల్లి బిడ్డకు మాత్రమేనని జనసేన నాయకుడు మనీష్‌గౌడ్, షాపురం శ్రీనాథ్‌రెడ్డి, సతీష్‌కుమార్‌గౌడ్‌లు అన్నారు. మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కన్నతల్లి బిడ్డపై చూపే ప్రేమ ఎంతో పవిత్రమైందని, మాటలకు అందని భావ ం తల్లిబిడ్డల మధ్య ఉండే ప్రేమ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకునికి సంతాపం తెలిపిన ఏనుగు జంగారెడ్డి



కందుకూర్, మేజర్‌న్యూస్ (మే 14): మండలంలోని సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన తుమ్మలూరు జంగయ్య (40) మాజీ వార్డు గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి సంతాపం తెలిపి అంత్య క్రియలకు ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బుక్క మహేష్, గోరింక రమేష్, సిందం శ్రీను,డి. కుమార్, బొర్ర రాములు, తేరటి అనిల్, మూడ బాలకృష్ణ, సకినాల శ్రీనివాస్,ఎన్ఎస్ యుఐ వినోద్ చారీ, జగదీష్, కుమార్, బుద్దోని నర్సింహా, సుధాకర్‌లు ఉన్నారు.
కందుకూర్ 14-01: సంతాపం తెలుపుతున్న ఏనుగు జంగారెడ్డి

# మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 50.12 శాతం పోలింగ్



**- అత్యధికంగా మేడ్చల్ లో 57.02 శాతం   - అతి తక్కువగా ఎల్బీ నగర్‌లో 46.11 శాతం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 14)ః ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కలిపి సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ 50.12 శాతంగా నమోదైంది. ఏడు నియోజక వర్గాల్లో పోలింగ్ ముగిసే సమయానికి.. జరిగిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 57.02 శాతం నమోదు: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ నియోజక వర్గంలో సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు 57.02 శాతం పోలింగ్ నమోదైంది. మిగిలిన వాటికంటే మేడ్చల్ నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ నమోదు కావటం విశేషం.ఎల్బీ నగర్ తక్కువగా 46.11 శాతం పోలింగ్: కాగా, ఎల్బీ నగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో 46.11 శాతం పోలింగ్ నమోదైంది. ఇది మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలతో పోల్చుకుంటే అతి తక్కువ. ఇక, మిగిలిన అసెంబ్లీ సెగ్మెంట్లు ఇలా... మల్కాజిగిరిలో...51.97 శాతం నమోదు కంటోన్మెంట్ లో 50.34 శాతం..పోలింగ్ నమో దుకుత్బుల్లాపూర్ లో 49.01 శాతం నమోదుఉప్పల్ నియోజక వర్గంలో 47.91 శాతం నమోదుకూకట్ పల్లి లో 47.32 శాతంపోలింగ్ నమోదైందని, మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం

**ప్రజలు బాగా ఆదరించారు : బిజెపి పార్టీ రాష్ట నేత రమేష్ కుమార్**

తాండూరు మేజర్ న్యూస్ (మే 14)ః చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం అని, మెజార్టీ కుడా అధికంగా సాధిస్తాం అని బిజెపి పార్టీ రాష్ట కార్య వర్గ సభ్యులు ఉప్ప రీ రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నాడు బిజెపి పార్టీ నేతలతో కలసి తాండూరు టౌన్ లో నీ ఆ పార్టీ కార్యాలయంలో ఓటింగ్ తీరు తెన్నుల గురించీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ పట్ల ప్రజలు బాగా మొగ్గు చూపారని ఆయన అన్నారు. అధికార పార్టీ తొ పాటు బి అర్ ఎస్ పార్టీ కి చెందిన వారు కుడా బిజెపి కి ఓట్లు వేశారని అన్నారు. ఎక్కడ చూసినా బిజెపి గాలి వీచింది అని అన్నారు. తాండూరు సెగ్మెంట్‌తో పాటు చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఆరు సెగ్మెంట్ లాల్లో బిజెపి పార్టీ కి మెజార్టీ వస్తుందని రమేష్ కుమార్ తెలిపారు. బిజెపి



పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం ప్రతీ ఒక్కరు శ్రమించారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం పలువురు బిజెపి పార్టీ నేతలు పాల్గోన్నారు.

# వాసవి, శోభ సాయి డయాగ్నస్టిక్ సెంటర్ల సీజ్

**- నిబంధనలు పాటించని కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు   - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా . రఘునాథ స్వామి**







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 14)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: ఎన్.నారాయణరావు, ప్రోగ్రాం అధికారి (మాతృ-శిశువు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్: సౌందర్య లత, శ్రీనివాస్ లు మంగళవారం ఉప్పల్ లోని వాసవి, శోభా సాయి డయాగ్నస్టిక్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సెంటర్లలో గర్భనిర్ధారణ ప్రక్రియలకు సంబంధించిన అంశాలను పేర్కొనకపోవడం, ఫారం -ఎఫ్‌లను సరిగ్గా పూర్తి చేయక పోవటం, వైద్యులు స్కానింగ్ చేయటం, నివేదికలపై సంతకాలు చేయకపోవటం, రిజిస్టర్‌లను నిర్వహించకపోవడం, ఆన్‌లైన్‌లో సమర్పించకపోవడాన్ని గుర్తించారు. ఎంట్రీలు, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ 1994 నిబంధనలను పాటించని ఉప్పల్ గురు కృపా కాంప్లెక్స్‌లోని మెసర్స్ వాసవి డయాగ్నోస్టిక్ సెంటర్, శోబసాయి డయాగ్నోస్టిక్స్ అల్ట్రాసౌండ్ మెషీన్‌లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి మాట్లాడుతూ.. జిల్లాలో గర్భ నిర్ధారిత స్కాన్లలో సరైన దస్తావేజులు లేనిచో ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్, 1994 క్రింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం : కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 14)ఃనిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో కుమ్మరి కిష్టయ్య అనారోగ్యంతో మరణించడంతో కుమ్మరి స్వామి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు రాంలాల్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వినోద్ కుమార్, తిరుపతయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బ్యాంకు పెట్టారు....

# ఏటీఎం సెంటర్ మరిచారు

**▶▶ నగదు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు, ప్రజలు**
**▶▶ కలెక్టర్ సార్ చొరవ తీసుకుని ఏటిఎంను ఏర్పాటు చేయాలని కోరుతున్న ఉద్యోగులు,ప్రజలు**



ఏటీఎం ఏర్పాటు చేయకపోవడంతో మూసి ఉన్న షెట్టర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మే14) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనాల సముదాయంలో ఏటీఎం సెంటర్ లేకపోవడం వలన ప్రభుత్వ ఉద్యోగులు, అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని కూడా ఏర్పాటు చేశారు. బ్యాంకు బాగానే నడుస్తుంది. అధికారులు ఏటీఎం సెంటర్ కోసం షెట్టర్ ను కేటాయించారు. కానీ ఆ షెట్టర్‌లో ఏటీఎం ఏర్పాటు చేయకుండా అలాగే వదిలేశారు. ఏటీఎం మెషిన్ లేకపోవడంతో ఈ సముదాయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, ఇక్కడికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు నగదు కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఏటీఎం నుంచి డబ్బులు కావాలంటే వికారాబాద్ పట్టణంలోకి రావాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఇప్పటికైనా స్పందించి అధికారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఈవీఎంలు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 14): లోక్‌సభకు సంబంధించిన ఈవీఎంలు మహబూబ్‌నగర్‌కు చేరుకున్నాయి. ఎన్నికల అధికారులు, పోలీసు బందోబస్తు మధ్య యంత్రాలను మహబూబ్‌నగర్‌లోని పాలమూర్ యూనివర్సిటీ భవనంలో భద్రపర్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఎన్నికల ప్రక్రియను ముగించారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేల్చిన ఈవీఎంలను మాత్రం పటిష్ట భద్రతా మధ్య ఎన్నికల పరిశీలకులు త్సెవాంగ్ గౌచో భాటియా, వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్, కొడంగల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఈవీఎంలతో పాటు వీవీ ప్యాట్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, వీవీ ప్యాట్లలోని స్లిప్పులు, పీవో డైరీ, టెండర్ బ్యాలెట్ పేపర్ తదితర ఎన్నికల సామాగ్రిని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చి తాళాలు వేసి సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబందించిన ఫామ్ 17- ఎ మరియు ఎన్నికలకు సంబందించిన డాక్యుమెంట్స్ ను పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా, జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,పోటీలో ఉన్న అభ్యర్థులు,ఏజెంట్ ల సమక్షంలో స్క్రూటినీ చేయడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు.
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,14)

## మహానుభావుల కృషి యువతకు ఆదర్శం

### - మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** మహానుభావుల కృషిని యువత ఆదర్శంగా తీసుకుని అద్భుతాలు సృష్టించాలని మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం భగీరథ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషికి, ప్రయత్నాన్నికి భగీరథుడు మారు పేరు అని, సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీలేదని గంగను భువికి తెచ్చి నిరూపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మురళీ సాగర్, మర్రికుంట శ్రీను, నాగేంద్రం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా యందు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేతా ప్రియదర్శిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ/ ఎస్టీ/ ఇ బి సి/ బి సి /మైనారిటీ/ దివ్యాంగుల విద్యార్థులు పదవ తరగతిలో 7-జీపీఏ పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో ఈపాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవలసినదిగా తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వివిధ రకాల రోగాలకు చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యం మరియు సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చేరిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## నారాయణఖేడ్ ఆర్‌డిఓ పై చర్య తీసుకోవాలి : టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్ డి ఓ పై చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్డీఓ తో పాటు లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఓ, ఎపిఓ లకు రోజుకు 600, ఒపిఓ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 61 ని ఈ నెల 11 న విడుదల చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన కాదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి గాయపరచడం సరైందికాదన్నారు.

# ఈవీఎం యంత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమక్షంలో ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి- స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, ఉదయ్ కుమార్, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం (12) ఎస్సీ, లోకసభ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం మెషిన్లను నాగర్ కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ వేసి భద్రపరచడం జరిగిందని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, ఉదయ్ కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ లోకసభ స్థానానికి మే13న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి, సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసి భద్రపరిచడం జరిగిందని అన్నారు. ఈవిఎమ్‌లను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లకు సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది రౌండ్ దిక్లాక్ నిరంతర మూడంచల పటిష్ట భద్రత మధ్య పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. నాగర్ కర్నూల్ లోకసభ నియోజకవర్గపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ వనపర్తి అలంపూర్ గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎమ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లను పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రత ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పోలింగ్ ప్రక్రియపై స్క్రూట్నీ నిర్వహించారు. జర్నల్ అబ్జర్వర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పలు పోలింగ్ కేంద్రాల పిఓ డైరీ 17 సి 17 ఫార్మేట్లను పరిశీలించి, ఓటర్ వివరాలను వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ జరిగిన విధానంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించిన అభ్యర్థులకు ప్రజలకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కే సీతారామారావు గద్వాల వనపర్తి అదనపు కలెక్టర్లు ఏఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పాలమూరు బిజెపి ఎంపీగా అరుణమ్మ విజయం ఖాయం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన డీకే అరుణ విజయం ఖాయం అన్ని పోలింగ్ సరళినే నిరూపించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అని తెలిపోయిందని ఆయన అన్నారు. మంగళవారం నాడు నర్వ మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం లో ఓటింగ్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. వారి అమూల్య సమయాన్ని విచ్చేసి నా ప్రచార సభలలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు గత కొన్ని రోజులుగా మక్తల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలుఅన్ని తెలిపారు. ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి చేసిన ప్రచారం ప్రజల మనసును మార్చిందని ఆయన అన్నారు. సామాజిక మధ్యమాల ద్వారా జాగృతమైన ప్రజలు దేశ భద్రతను, దేశ ఆర్థిక అభివృద్ధిని కోరుకుని బిజెపికి ఓట్లు వేశారని ఆయన అన్నారు. మోదీ పట్ల నిశ్శబ్ద విప్లవం మొదలైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు, తమ ప్రభుత్వం ఉందని ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా ఎంపిక చేయబోమని ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా భయపెట్టినా ప్రజలు ఓటు వేయడంలో తమ స్వేచ్ఛను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. వృద్ధాప్య పెన్షన్ల పెంపు, రైతు రుణమాఫీ, ఐదు గ్యారెంటీల అమలు, రైతు భరోసా పెంపులో మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు సరియైన తీర్పును ఇచ్చారని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి అరుణమ్మ విజయం కొరకు పని చేసిన ప్రతి కార్యకర్త కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలోబీజేవైఎం ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి, బిజెపి నాయకులు జగన్నాథం, వెంకటేశ్వరరావు, నరేందర్ రెడ్డి, కృష్ణయ్య, అజిత సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, హనుమంతరెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** మంగళవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టి ఎస్ కేసి ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో పిరమిల్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు ఉద్యోగమేల నిర్వహించారు. ఈ ఉద్యోగమేలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఏం విజయ్ కుమార్ మాట్లాడుతూ, కళాశాలలోని విద్యార్థినిలకు డిగ్రీతోపాటు ఉద్యోగాన్ని కల్పించాలని సదుద్దేశంతో ఈ జాబ్ డ్రైవ్ ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థినులందరూ ఉపయోగించుకొని ఉద్యోగాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ఫైనాన్స్ లిమిటెడ్ హెచ్ ఆర్ భావన టాస్క్ కన్వీనర్ సిరాజుద్దీన్, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ కేశవర్ధన్ గౌడ్, కో కన్వీనర్ రాజ వర్ధన్ రెడ్డి, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757